## నేడు డయల్ యువర్ డీఎం

సుల్తాన్ బజార్, జూన్ 19 : గౌలిగూడ లోని హైదరాబాద్–1 డిపో నుంచి నడిచే సర్వీసులకి సంబంధించి ప్రయాణికుల సలహాలు, సూచనలు, సమస్యలు స్వీకరించేందుకు 20వ తేదీన సాయంత్రం 4:00 గంటల నుంచి 5:00 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్–1 డిపో మేనేజర్ వేణు గోపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయచూరు, కర్నూల్, నంద్యాల, బెంగళూరు, సేడం, యాద్గిర్, గుల్బర్గా, షోలాపూర్, నాగపూర్ తదితర రూట్లలో తిరిగే బస్సు సర్వీసులకు సంబందించిన ఫిర్యాదులు తెలియజేసేందుకు 9959226248 నంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని ఆయన కోరారు.

### మెహిదీపట్నం డిపోలో..

మెహిదీపట్నం, జూన్ 19 : మెహిదీపట్నం డిపో పరిసర ప్రాంత ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి సూచనలు, సలహాలు, ప్రయాణికుల నుంచి తెలుసుకొనుటకు శుకవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మెహిదీపట్నం డిపో మేనేజర్ కృష్ణమూర్తి తెలిపారు. ఉదయం 11:00 నుంచి 12:00 గంటల వరకు సూచనలు సలహాలు అభిప్రాయాలను తెలియజేయవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు. నం. 9959226133కు ఫోన్ చేసి సంప్రదించాలని సూచిస్తున్నారు.

## చురుకుగా బోనాల ఏర్పాట్లు



గోల్కొండ కోటపై ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉత్సవాల, కమిటీ చైర్మన్ చంటిబాబు, ఈవో వసంత

మెహిదీపట్నం, జూన్ 19 : చారిత్రాత్మక గోల్కొండ కోట బోనాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని బోనాల ఉత్సవాల కమిటీ చైర్మన్ కే చంటి బాబు అన్నారు. గురువారం గోల్కొండ కోటపై బోనాల కోసం జరుగుతున్న ఏర్పాట్లను చైర్మన్ చంటిబాబు, ఈవో వసంతతో కలిసి పర్యవేక్షించారు. బారికేడ్ల ఏర్పాట్లను చేపడుతున్నామని ఆయన చెప్పారు.

# కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి

- విజృంభిస్తున్న దోమలు
- నివారణ చర్యలు చేపట్టని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు



జీహెచ్‌ఎంసీ భవనం, అబిడ్స్

అబిడ్స్, జూన్ 19 : వర్షాకాలం ఆరంభం కావడంతో దోమలు పెరిగి పోయాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమల నివారణ చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యంగా ఉండటంతోనే దోమలు బాగా పెరిగి పోయాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్ జోన్ పరిధిలోని గోషామహల్, నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాల పరిధిలో అత్యధికంగా మురికి వాడలు ఉండడంతో ఆయా ప్రాంతాలలో దోమలు వృద్ధి చెంది ప్రజలకు కునుకు లేకుండా చేస్తున్నాయి. దీనికి తోడు మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉండగా అధికారులు దోమల నివారణ చర్యలను పకడ్బందీగా నిర్వహించాలని కోరుతున్నారు.

**లార్వాను నిర్వీర్యం చేయడంలో అధికారులు నిర్లక్ష్యం..**

కార్వాన్, గోషామహల్ నియోజకవర్గాల పరిధి మీదుగా మూసీ నది ప్రవాహం ఉండడంతో అందులో దోమలు లార్వాతో వృద్ధి చెందుతున్నాయి. దోమల లార్వాను నిర్వీర్యం చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంతోనే దోమలు పెరిగి పోయాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**బస్తీలలో వెంటనే ఫాగింగ్ చేపట్టాలి..**

దోమల నివారణకు అధికారులు బస్తీలలో వెంటనే ఫాగింగ్ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. బస్తీలో ఫాగింగ్ చేయిస్తే తిరిగి ఆ బస్తీలో చేపట్టడం లేదని, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేపడితే దోమలను నివారించ వచ్చని వారు పేర్కొంటున్నారు. అంతే కాకుండా ప్రజలలో దోమల నివారణకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు రబ్బర్ ట్యూబులు, కొబ్బరి చిప్పలు, తాగిన కొబ్బరి బొండాలను ఇంటి పరిసర ప్రాంతాలలో లేకుండా చూసుకునేలా ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు తెలిపారు. మూడు నెలల పాటు దోమలు వృద్ధి చెందకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటే ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా ఉంటుందని తెలిపారు.

## పశ్చిమ మండలం ఆర్టీఓ కార్యాలయ వాహనాల తనిఖీ స్థలం మార్పు

మెహిదీపట్నం జూన్ 19 : పశ్చిమ మండల ఆర్టీవో కార్యాలయంకు సంబంధించిన అన్ని రకాల వాహ నాల తనిఖీకి సంబంధించిన స్థలాన్ని జూన్ 23వ తేదీ నుంచి మారుస్తున్నట్లు ఆర్టీవో అధికారి జి. లక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం నానల్ నగర్ సమీపంలోని ఆర్టీవో కార్యాలయం ఎదురుగా ప్రధాన రోడ్డుపై వాహనా లను తనిఖీలు చేస్తున్నారు. ఈనెల 23వ తేదీ తర్వాత అంబేద్కర్ నగర్ పద్మాలయ స్టూడియో ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో వాహనాల తనిఖీలు నిర్వహించను న్నట్లు అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి వాహనదారులు 9989240356 నంబర్లో సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.

## తుల్జామాత ఆలయంలో పూజలు



తుల్జామాత ఆలయంలో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీనియర్ నాయకులు నాగభూషణం, సంతోష్ గుప్తాలు పూజలను నిర్వహించగా మహేశ్ కుమార్‌గౌడ్‌కు సంతోష్ గుప్తా జ్ఞాపికను అందజేసి సత్కరించారు.

– అబిడ్స్, జూన్ 19

## ఎస్ఎన్‌కే నాట్యభారతి 35వ వార్షికోత్సవాలు




నృత్య ప్రదర్శన చేస్తున్న కూచిపూడి కళాకారులు

రవీంద్ర భారతి, 19: ఎస్ఎన్‌కే నాట్యభారతి 35వ వార్షికోత్సవాల సందర్భంగా, గురు శిష్య పరంపర రవీంద్రభారతిలో నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాసర వైస్ ఛాన్సలర్ ఎ. గోవర్ధన్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ గంప నాగేశ్వర్‌రావు, నాట్యాచార్య పసుమర్తి శేషుబాబు, నాట్యాచార్య శాం తిమోహన్ , చిత్ర కళాభూషణ్ బత్తుల బాపూజీ, భమిడిపల్లి నర్సింహ మూర్తి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ.. హిందూ సనాతన ధర్మంలో గురు శిష్య పరంపర భాగమేనన్నారు. గురువులను సన్మానించుకోవడం సంతోషదాయకమన్నారు. ఎస్ఎన్‌కే 35 సంవత్సరాలుగా విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. కళాలు కళాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.


## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడానికి అధికారులు కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. గురువారం టోలిచౌకిలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద 35 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నసీరుద్దీన్ పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, జూన్ 19

## సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్వోసీ అందజేత



ఎల్వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, జూన్ 19 పలు వ్యాధుల భారిన పడి దవాఖానల్లో చికిత్స పొందుతున్న పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. గురువారం గోల్నాకలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనారోగ్యంతో బాధ పడుతూ నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్న బాగ్అంబర్‌పేట తురాబ్ నగర్‌కు చెందిన జి.రజితకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.2లక్షల విలువగల అమోద పత్రాన్ని ఆయన బాధితురాలి కుటుంబసభ్యులకు అందజేశారు.

## బోనాలను అందరూ కలిసిమెలిసి జరుపుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ చంద్రమోహన్

మెహిదీపట్నం, జూన్ 19 : ఆషాఢమాస బోనాలను ప్రజలందరూ కలిసిమెలిసి జరుపుకోవాలని దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్ అన్నారు. గురువారం సాయంత్రం మెహిదీపట్నంలో ని ఓ ఫంక్షన్‌హాల్‌లో ప్రభుత్వ శాఖల అధికారులతో డీసీపీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆషాఢ బోనాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకోవాలని, దీనికోసం ప్రజల సహాయ సహకారాలు ఉండాలన్నారు. సమావేశంలో సంఘ సేవకులు సిరుగు మల్లె రాజు వస్తాద్, అదనపు డీసీపీ ఇక్బాల్ సిద్ధికి, ఏసీపీలు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ రీడింగ్ డే ఉత్సవాలు




హైమావతి పాఠశాలలో రీడింగ్ డే వేడుకల్లో విద్యార్థులు

గోల్నాక, జూన్ 19: నేషనల్ రీడింగ్ డే ఉత్సవాలు అంబర్‌పేట ప్రేమ్‌నగర్ హైమావతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. గురువారం హైమావతి పాఠశాలలో విద్యార్థులకు రీడింగ్ పోటీలను నిర్వహించారు. తెలుగు ఇంగ్లిష్ భాషలలో విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరీక్షించే విధంగా ఈ పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ ఆవుల నిరంజన్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేరళకు చెందిన గ్రంథాలయ పితామహుడుగా పేరు గాంచిన పీఎం పణికర్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం జూన్ 19వ తేదీన జాతీయ పఠన దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.

## జగన్నాథచారికి శ్రీశాంతికృష్ణ సేవా సమితి అవార్డు



అఖిలభారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షుడు బ్రహ్మశ్రీ కె.జగన్నాథచార్యులను అవార్డుతో సత్కరిస్తున్న ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన్‌నాచారి

రవీంద్రభారతి,జూన్ 19: శ్రీశాంతి క్రిష్ణ సేవా సమితి 40వ వార్షికోత్సవ సంబురాలను పురస్కరించుకొని రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో విశ్వకళా వైభవం అంతర్జాతీయ సాంస్కృతిక సంబురం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ నేతలకు సామాజిక సేవలకు గాను శ్రీశాంతి కృష్ణ సేవా సమితి అవార్డులను బహూకరించారు.ఈ సందర్భంగా అఖిలభారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షుడు బ్రహ్మశ్రీ కె.జగన్నాథచార్యులకు శ్రీశాంతికృష్ణ సేవా సమితి అవార్డును ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, శాంతికృష్ణ చేతుల మీదుగా బహూకరించారు.

## ఫ్యూచర్ ఎడ్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవం



అవార్డును అందుకుంటున్న స్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గిరిధర్

అబిడ్స్, జూన్ 19 : తెలంగాణ కాలేజీ, టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ సహకారంతో ఇలెట్స్ వారు ఫ్యూచర్ ఎడ్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. లి మెరిడియన్ హోటల్‌లో నిర్వహించిన ఈ ప్రదానోత్సవ కార్యక్రమానికి స్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గిరిధర్ ఆకుల సమన్వయ కర్తగా వ్యవహరించగా దేశంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీల ప్రతినిధులు, ప్రొఫెసర్‌లు పాల్గొన్నారు. ఎఈఈన్ ఎంబీఏ–డిజైనింగ్ ఎ ఫ్యూచర్ డెసిషన్ ఇంటలిజెన్స్ అనే అంశంపై దేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఎనిమిది మంది ప్రొఫెసర్‌లు పా ల్గొని ప్రసంగించారు. సమన్వయకర్త డాక్టర్ గిరిధర్ కృత్రిమ మేధపై పలు ఆసక్తి కరమైన అంశాలను వివరించారు. కృత్రిమ మేధ విద్యార్థులకు ఎంత వరకు ఉపయోగ పడుతుందని, కళాశాలలు, విశ్వ విద్యాలయాలు ఎలాంటి కార్యాచరణ జరపాలని, పరిశ్రమలు ఎలాంటి శిక్షణ, ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయనే అంశంపై చర్చించారు. స్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల సెక్రెటరీ ఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇలెట్స్ తమ కళాశాలకు అవార్డు ఇవ్వడం సంతోషదాయకమన్నారు.

## వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ



కల్యాణోత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు

కార్వాన్, జూన్19 : కార్వాన్, పురానాపూల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 21న కార్వాన్‌లోని ఆర్య వైశ్య భవన్‌లో నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు గుండా సురేశ్‌గుప్తా తెలిపారు. ఈ విషయమై గురువారం కార్వాన్‌లోని ఆర్య వైశ్య భవన్‌లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించడంతో పాటు స్వామి వారి కల్యాణోత్సవ బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. తమ సంఘం అధ్వర్యంలో మొట్టమొదటి సారిగా శ్రీ అలివేలు మంగ, పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 32 జంటలతో ఉదయం హవనం ఉంటుందని మధ్యాహ్నం 72 జంటలతో స్వామి వారి కల్యాణం, ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. అనంతరం అన్న ప్రసాదం, రాత్రి స్వామి వారి ఊరేగింపు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే రాజా సింగ్, ఎమ్మెల్సీ కవిత, దాసోజు శ్రావణ్‌లతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదిగిరి గుప్తా, గోవింద్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, సదానందం గుప్తా, ధనుంజయ గుప్తా పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ దొంగల అరెస్ట్




సెల్ ఫోన్ దొంగల వివరాలను వెల్లడిస్తున్న రైల్వే డీఎస్పీ జావేద్, సీఐ ఎల్లప్ప తదితరులు

కాచిగూడ, జూన్ 19: రద్దీ ఉన్న పలు రైళ్లలో ఫోన్‌ల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను రైల్వే పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. సికింద్రాబాద్ రైల్వే డీఎస్పీ జావేద్, కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకా రం.. రంగారెడ్డి జిల్లా, తాళ్లపల్లి, పోతుగల్ గ్రామానికి చెందిన సుక్కయ్య(35) కూలీ. అంబర్పేట్‌లోని బతుకమ్మ కుంట ప్రాంతానికి చెందిన శ్రీను కుమార్తె దాసరి మౌనిక (20) ప్లాస్టిక్ పేపర్లు అమ్ముతుంది. వీరిద్దరూ కలిసి ఈనెల తొమ్మిదవ తేదీన మలక్ పేట రైల్వే స్టేషన్ సమీపంలో కనకయ్య అనే వ్యక్తి జేబులో నుంచి ఖరీదైన ఫోను లాక్కొని పారిపోయారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కాచిగూడ రైల్వే పోలీసులు గురువారం కాచిగూడ రైల్వే స్టేషన్‌లో పోలీసులు తనిఖీలు చేస్తుండగా అనుమానం వచ్చి వారిద్దరిని ఆరా తీయగా చూసిన దొంగతనం ఒప్పుకున్నారు. వారి నుంచి ఫోన్‌ను, రూ. 500 స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి రి మాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

### రౌడీ షీటర్ రిమాండ్

కాచిగూడ, జూన్ 19: చాకుతో బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన ఓ రౌడీషీటర్‌ను కాచిగూడ రైల్వే పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. సికింద్రాబాద్ రైల్వే డీఎస్పీ జావేద్, కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప వివరాల ప్రకారం.. మాదన్నపేటకు చెందిన అబ్దుల్ ఖాదర్ కుమారుడు మహమ్మద్ అబ్దుల్ సోయల్(23)వృత్తిరీత్యా వెల్డర్. ప్రస్తుతం మాదన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్. ఈనెల 8వ తేదీన షేక్ ఖదీర్ అనే వ్యక్తి యాకత్ పుర రైల్వేస్టేషన్లో ఎంఎంటీఎస్ రైలు దిగి ఇంటికి వెళ్లడానికి పట్టాలు దాటుతుండగా అదే సమయంలో రౌడీ షీటర్ సోయల్ అతన్ని అటకాయించి బెదిరించి డబ్బులు కావాల ని చాకుతో తీవ్రంగా గాయపరిచాడు. అ నంతరం బాధితుడు కాచిగూడ రైల్వే పోలీ స్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. రౌడీ షీటర్ పై కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు గురువారం అదుపులో తీసుకొని అ తని నుంచి చాకు స్వాధీన పరుచుకుని, అరె స్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు కాచిగూడ రైల్వే సీఏ తెలిపారు. ఈ కార్యక్రమం లో హెడ్ మిస్టేక్ కానిస్టేబుల్ బీజీ ప్రసాద్ రావు, సీహెచ్. సుబ్బారావుతో పాటు ఆర్ పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

### డీసీఎం వ్యాన్ ఢీ.. వృద్ధురాలికి తీవ్ర గాయాలు

కాచిగూడ,జూన్ 19: డీసీఎం వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యంతో వృద్ధురాలికి తీవ్ర గాయాలైన సంఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో గురువారం జరిగింది. ఎస్ఐ డి.సుభాష్ వివరాల ప్రకారం..వీరన్న గుట్ట ప్రాంతానికి చెందిన భగవతి(60) గురువారం సాయంత్రం టూరిస్ట్ జంక్షన్ లో రోడ్డు దాటుతుండగా అదే సమయంలో వచ్చిన డీసీఎం డ్రైవర్ నిర్లక్ష్యంతో ఆమెను ఢీకొట్టాడు. దీంతో ఆమె చేతికి, శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. భగవతి కూతురు దేవి ఫిర్యాదు మేరకు డీసీఎం డ్రైవర్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బీసీ బిల్లుకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకునే బాధత ప్రభుత్వానిదే

కాచిగూడ,జూన్ 19: బీసీ బిల్లుకు న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా చూసుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. గురువారం రాత్రి కాచిగూడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఈ డబ్ల్యూ ఓ కేసులో 50 శాతం సీలింగ్ ఎత్తివేసిందని, అదే తీర్పు చూస్తే బీసీ బిల్లుకు చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు లేవని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుపై తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానిని కలిసి ఒప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆయన సూచించారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు పెంచడానికి ప్రభుత్వానికి ఎలాంటి అవరోధాలు లేవని, స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని సూచించారు.

## ఇల్లు కాళీ చేయాలని బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ఎరుకల పోరాట సమితి అధ్యక్షుడు సాయికుమార్

రవీంద్రభారతి,జూన్19 : ఇల్లు కాళీ చేయాలని ఎరుకల కులస్తులను బెదిరిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎరుకల గిరిజన హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు కోనేరు సాయికుమార్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని దేశోద్ధారక భవన్‌లో బాధితుడు ఎరుకల సాయితో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండలం దుర్గానగర్ కాలనీలో ఎరుకల పెద్ద సాయిలుతోపాటు ముగ్గురు సోదరులు 32 ఏళ్ల క్రితం ఒక్కొక్కరూ వంద గజాల చొప్పున భూమిని కొనుగోలు చేసి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని తెలిపారు. 2007లో అప్పటి తాసీల్దార్ ఈ స్థలానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను ఎరుకల కులస్థులకు అందజేశారని సాయికుమార్ తెలిపారు. ప్రస్తుతం ఈ భూమి విలువ పెరగడంతో ముగ్గురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎరుకల కులానికి చెందిన గుడిసెతలను తొలగించి భూమిని స్వాధీనం చేసుకోవడానికి బెదిరిస్తున్నారని, ఎట్టి పరిస్థితిల్లో గుడిసెలు వదిలేదిలేదన్నారు. దాడికి పాల్పడిన ముగ్గురు రియల్ ఎస్టేట్ వ్యాపారులపైఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ వెంకటయ్యను కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఎరుకల కులస్థులకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఆయన కోరారు.


## పుస్తకాలు ఆవిష్కరణ

రవీంద్రభారతి, జూన్19 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, వాజ రైటర్స్ అండ్ జర్నలిస్టస్ ఎసోసియోషన్ ఇండియా, తెలంగాణ ఇకాయి హైదరాబాద్ వివేకానంద గవర్నమెంట్ కాలేజీ సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనువాదాలు మూలాలు పుస్తకాల ఆవిష్కరణ రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ప్రముఖ రచయిత, హిందీ వ్యాస సంకలనం విద్యావార్త డాక్టర్ టీసీ వసంత రచించిన మూడు హిందీ అనువాదాలు పుస్తకాలు మోర్ పంఖీ పేడ్ కథలు–తెలుగు మూలం, మర్గెట్, ఏక్‌యుద్ధ్‌కేబాద్, మరో తెలుగు హిందీ అనువాదం మూల రచయిత కస్తూరి మురళీ కృష్ణ రచించిన ఓ ఆధాగంట కాఫీ హై, జీవన్ భోథ్, జగత్ బీతియా, హిచ్‌కి చాహట్, నోయనీ, గూంజ్ సన్నాటేకీ, ముక్తావళి మూల రచయితలు అనువాదాలు ఒకే వేదికపై వక్తలు ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా శ్రీరాధేశ్యామ్‌శుక్లా, రచయిత నిఖిలేశ్వర్, డా.మామిడి హరికృష్ణ, ప్రొఫెసర్ ఎమ్ రామచంద్రమ్, ఆర్.సుమలత, మురళీకృష్ణ, డా.సురభీదత్త్‌లు హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. తెలుగు ,హిందీ, ఇంగ్లిష్ మూడు భాషలలో అనువాదించడం ఎంతో అభినందనీయమన్నారు.సభకు ముందు జమ్ముకాశ్మీర్‌లోని పవాల్గామ్ దాడిని ఖండిస్తూ కవులు,రచయితలు సంతాపం వ్యక్తం చేస్తూ తీవ్రవాదుల దుచ్చర్యలను ఖండించారు.



అనువాద పుస్తకాలను ఆవిష్కరించిన వక్తలు

## జాతీయ యోగారత్న పురస్కార్‌కు రామకృష్ణ శాస్త్రి ఎంపిక



యోగా చేయిస్తున్న రామకృష్ణ శాస్త్రి

అబిడ్స్, జూన్ 19 : యోగా గురువు సంఘానబోయిన రామకృష్ణ శాస్త్రిని ఈ సంవత్సరం జాతీయ యోగారత్న పురస్కార్ 2025కి ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రం నుంచి ఒకరికి ఇచ్చే ఈ అవార్డుకు ఎంపిక చేశామని తెలిపారు. రామకృష్ణ శాస్త్రి ఎనిమిది సంవత్సరాల వయసు నుంచి ఢిల్లీలో యోగాసనాలు ప్రారంభించి ఐఏఎస్, ఐపీఎస్, ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు, న్యాయవాదులు, చలన చిత్ర నటులు, న్యాయ మూర్తులు, పాఠశాలలు, కళాశాలలలో 30 సంవత్సరాలుగా యోగాభ్యాసం చేయిస్తూ అనేక అవార్డులను సాధించారని తెలిపారు. వీటిన్నింటిని గుర్తించి ఆయనకు జాతీయ యోగారత్న పురస్కార్ అవార్డుకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

## 21న స్వచ్ఛంద సంస్థల నిధుల సమీకరణపై సదస్సు

తెలుగు యూనివర్సిటీ, జూన్ 19: సామాజిక సేవా దృక్పథంతో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు నిధుల సమీకరణలో పడుతున్న ఇబ్బందులపై సదస్సు నిర్వహిస్తున్నట్లు లాడ్జ్ కిస్ సంస్థ కార్యదర్శి వీరభద్రుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 21న నగరంలోని ఓ సేవా కేంద్రంలో సాయంత్రం 5 గంటలకు జరగనున్న చర్చా గోష్టిలో ఉత్తర ప్రదేశ్‌కు చెందిన సంఘ సేవకుడు వివేకానంద ఆర్య పాల్గొని నిధుల సమీకరణ కళ అనే అంశంపై ప్రసంగిసారని, ప్రొఫెసర్ సత్యకిరణ్, సురేష్‌రెడ్డి, రాజేశ్ వెచ్చ పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి గల వారు 93 91039047 సంప్రదించాలి.

## ఎల్లమ్మ హుండీ లెక్కింపు

మెహిదీపట్నం, జూన్ 19 : గోల్కొండ శ్రీ జగదంబిక ఎల్లమ్మ మహంకాళి దేవాలయ మూడు నెలలకు సంబంధించిన హుండీ లేకింపును గురువారం ఆలయం ఆవరణలో నిర్వహించారు. ఈ లెక్కింపులలో రూ. 85,080 వచ్చింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణధికారి చిదెళ్ల వసంత, ఆలయ చైర్మన్ చంటి బాబు , సభ్యులు సంతోష్ కుమార్ గౌడ్ , పూజారి ఆర్.సర్వేశ్ చారి,బి సురేష్ చారి, వృత్తి పనివారి సంఘం సలహాదారులు కె పటేల్ శంకర్, సంఘం అధ్యక్షుడు తంగడపల్లి శివశంకర్, ప్రధాన కార్యదర్శి జి.సుధీర్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఆర్.ఈశ్వర్ ప్రసాద్, సహాయ కార్యదర్శి బి. నవీన్ కుమార్, రాజు, వి. శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

This is to inform the general public that my client, **Abdul Rahman S/o Mohammed Basheer,** aged about **25** years, Occupation: Business, Resident of **H.No.16-2-57/A, Akber Bagh, Malakpet, Hyderabad, Telangana,** is intending to purchase the following **OPEN PLOTS: Plot No.84,** admeasuring **194 Sq.Yards and Plot No.85,** admeasuring **211 Sq.Yards (Total Area: 405 Sq.Yards) In Survey Nos.:** 146/అ, 147/అ, 146/ఇ, 147/ఇ, 146/ఈ/1, 146/ఈ/2, 146/ఈ/3, 147/ఈ/1, 147/ఈ/2 and 147/ఈ/3, **Location: "Iman Enclave",** Balapur Village & Mandal, Ranga Reddy District (Under Balapur Gram Panchayat, now part of Jalpally Municipality), Telangana. The said plots are being purchased from their **lawful owner.**

**Any person(s) having objections, claims, interests, or disputes** regarding the above-mentioned intended sale transaction should submit their concerns along with **documentary proof** to the undersigned **within seven (7) days** from the date of this publication. Failure to respond within the stipulated time will result in the completion of the sale transaction without further notice, and no claims/objections/disputes will be entertained thereafter.

Sd/- **M/s. SYED SHAFIULLAH QUADRI**
Advocate & Associates
Office at: Flat No.308, Lenaine Estate, Abids, Hyderabad, T.S.
Mobile: 9182728104.
Email: advshafi1@gmail.com